ప్రజాశక్తి
ఆదివారం 26 అక్టోబర్ 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

దూసుకొస్తున్న మొంథా

మొంథా తుపాను దూసుకొస్తుంది. ఈ తుపాన్ ప్రభావం ప్రకాశం, బాపట్ల జిల్లాలపై తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ నెల 27, 28, 29 తేదీల్లో ఈ తుపాన్ ప్రభావం రెండు జిల్లాల్లో ఉండనుంది. ఈ మూడు రోజులూ విద్యాసంస్థలకు సెలవు ఇస్తున్నట్లు బాపట్ల కలెక్టర్ ప్రకటించారు. తుపాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులను రెండు జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు జిల్లాల కలెక్టర్లు శనివారం నాడు వేర్వేరుగా మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. తుపాన్ ప్రభావంపై వివరాలు వెల్లడించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశామని చెప్పారు.

- 27, 28, 29 తేదీల్లో ప్రభావం
- బాపట్లలో మూడు రోజులూ స్కూళ్లకు సెలవు
- తుపాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం
- కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'మొంథా' తుపాన్ ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉందని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. శనివారం ప్రకాశం భవనంలో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసుతో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంతా తుపాన్ ప్రభావం ఈ నెల 27, 28, 29 తేదీలలో ప్రకాశం జిల్లాపైనా ఉంటుందనే హెచ్చరికల దష్ట్యా మూడంచెల ప్రణాళికతో జిల్లా యంత్రాంగం వ్యవహరిస్తోందన్నారు. తుపాన్ సమయంలో ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ కోరారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.



ప్రకాశం కలెక్టర్ రాజాబాబు

కమాండ్ కంట్రోల్ సెంటర్లు

ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా ప్రభుత్వ యంత్రాంగం దష్టికి తీసుకువచ్చేలా జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్ కేంద్రాలు, మండల స్థాయిలోనూ ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ శాఖ తరపున 9440817491 నెంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్లో స్థాయిలో కనిగిరి 7893208093, మార్కాపురం 9985733999, ఒంగోలు 9281034437లో కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వీటిలో ఏ కేంద్రానికి ఫోన్ చేసినా మొత్తం సమాచారం క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు చేరేలా ఏర్పాటు చేశామన్నారు.

బాధితులకు పరిహారం

భారీ వర్షాల దృష్ట్యా సముద్రంలో వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం ▶ 2లో

27 నుండి 29 వరకు విద్యాసంస్థలకు సెలవులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఈ నెల 27 నుండి 29 వరకు భారీ వర్షాలు వల్ల ఎలాంటి నష్టం జిల్లాలో జరగకుండా అధికారులు ముందస్తు ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. ఈ మూడు రోజులూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, అన్ని అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హల్‌లో మంతా తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న విషయపై జిల్లా యంత్రాంగం తీసుకోవలసిన చర్యల పై జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్,జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డిఆర్ఓ గంగాధర్ గౌడ్‌తో కలసి ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ▶ 2లో



మాట్లాడుతున్న బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్

మొక్కుబడి తనిఖీలతో ప్రయోజనమెంత.?

- టోల్‌గేటు వద్ద బస్సులను ఆపి.. కాగితాలు చూస్తే.. ఫిట్‌నెస్ ఎలా తెలుస్తుంది?
- బస్సు సాంకేతిక నిపుణులు పరిశీలిస్తేనే దాని భవితవ్యం తేలేది.?
- కర్నూలు ప్రమాదంతో ఒక్కసారిగా పోలీసుల హడావుడి తనిఖీలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

కర్నూలు బస్సు ప్రమాదంతో పోలీసులు, రవాణా శాఖ అధికారులు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచే ప్రైవేటు బస్సులను ఎక్కడబడితే అక్కడ ఆపి తనిఖీలు చేపట్టారు. ప్రమాదం జరిగాక.. యాజమాన్యాలు అన్ని బస్సుల్లో కాగితాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం జరిగేవన్నీ మొక్కుబడి తనిఖీలుగానే భావించక తప్పదు. ఎందుకంటే ప్రైవేటు బస్సుల యజమానుల నుంచి నెలనెలా మామూళ్లు తీసుకుంటూ ఏ ఒక్కరిపైనా ఏనాడూ కేసులు నమోదు చేసిన దాఖలాల్లేవు. ఫిట్‌నెస్ బాగా లేని పక్కనబెట్టిన బస్సు ఒక్కటీ లేదు. ఇది జరిగే పని కాదు. ఇప్పుడూ ఇదే తంతు నడుస్తోంది. ప్రమాదానికి గురైన బస్సు జిల్లాకు చెందిన ట్రావెల్ సంస్థదే.. దాని పత్రాలు చూశాక వీరి అక్రమాలు ఎలా ఉన్నాయో విధితమవుతోంది. సీటింగ్ అనుమతి ఉన్న బస్సును స్లీపర్‌గా మార్చారు. పైగా అన్ని అనుమతులూ ఉన్నాయంటూ యజమాని వెల్లడించారు. అన్ని అనుమతులూ కాగితాలపై ఉన్నాయా? సీటింగ్ బస్సును స్లీపర్‌గా ఎలా మార్చారు? దానికి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు? ఇంతకాలం ఎలా నడవనిచ్చారు? ఈ ప్రశ్నలకు సమాధానం లేదు. అనేక ప్రైవేటు ట్రావెల్ సంస్థలు చేసే పని ఇదే.. వీరంతా అధికారపార్టీ గొడుగు కిందే ఉంటారు. వారిని బలమైన రాజకీయ శక్తులూ కాపాడుతుంటాయి. బస్సు ప్రమాదం జరగ్గానే పోలీసులు హడావుడిగా ఏదో చేస్తున్నామనే భ్రమలు ప్రజల్లో కలిగించేలా చర్యలు చేపట్టారు. టంగుటూరు టోల్‌గేటు వద్ద సుమారు 65 బస్సులను తనిఖీ చేశారు. కాగితాలు చూశారు. అన్ని పత్రాలు ఉన్నట్లు గుర్తించారు. పైగా నిబంధనలు పాటించని బస్సుల యజమానులపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హర్షవర్ధన్ హెచ్చరించారు. పట్టణంలోని మంగమూరు రోడ్డు, అద్దంకి బస్టాండ్, టంగుటూరు టోల్ ప్లాజాల వద్ద తనిఖీలు నిర్వహించారు. పోలీసులు, రవాణాశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. రోడ్లపై బస్సులు ఆపి కాగితాలు చూస్తే ఫిట్‌నెస్ తెలుస్తుందా? ఆ బస్సు ఎలా ఉందో అధికారులు అక్కడక్కడ కాసేపు తనిఖీ చేస్తే నిర్ధారణ అవుతుందా? అంటే ఏమీ ఉండదని సాంకేతిక నిపుణులు అంటున్నారు. బస్సును తయారుచేసిన కంపెనీ సర్వీసు పాయింటుకు తీసుకుని పోయి తనిఖీలు చేయించాలి. అప్పుడే దాని ఫిట్‌నెస్ తెలుస్తుందని మెకానిక్‌లు చెబుతున్నారు. అలా కాకుండా రోడ్లపై కాగితాలు ▶ 3లో



టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేస్తున్న పోలీసులు



దోర్నాలలో దెబ్బతిన్న మిర్చి పంట

రైతు కష్టం నీటిపాలు

- 7,942 హెక్టార్లలో మునిగిన పంటలు
- ఉరకెత్తే అవకాశం
- ప్రభుత్వానికి ప్రాథమిక పంట నష్ట అంచనాలు..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వాయుగుండం కారణంగా కురిసిన భారీ వర్షాలతో 7,942 హెక్టార్లలో రైతులు సాగు చేసిన వివిధ పంటలు నీటమునిగాయి. ఇదే విధంగా వర్షాలు కొనసాగితే వ్యవసాయ పంటలు ఉరకలెత్తే అవకాశాలు ఉన్నాయి. వర్షాలతో పంట పొలాలలో నీరు నిల్వ ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. పంటల నష్టాలపై జిల్లా అధికారులు ప్రాథమిక అంచనాలు ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపించారు.

జిల్లాలో అకాల వర్షంతో రైతులు వేసి పంటలు నీట మునిగాయి. ఆరుగాలం కష్టించిన రైతు కష్టం నీటిపాలైంది. భారీ వర్షాలతో 7,942 హెక్టార్లలలో పంటలు నీటమునిగాయి. పత్తి, సజ్జ పంటలు ఎక్కువగా నీట మునిగాయి. ఇందులో జొన్న 5.42 హెక్టార్లు, సజ్జ 1712 హెక్టార్లు, మొక్కజొన్న 124 హెక్టార్లు, పత్తి 5838 హెక్టార్లు, వేరుశనగ 94.50 హెక్టార్లు, వరి 52 హెక్టార్లు, మినుములు 36 హెక్టార్లు, కంది 80 హెక్టార్ల పంట నీట మునిగింది. జిల్లాలోని 21 మండలాలలోని 152 గ్రామాలలో 8,888 మంది రైతులు నష్టపోయారు. భారీ ▶ 3లో

గురుకుల పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన గురుకుల పాఠశాల, కేజీబీవీని శనివారం కనిగిరి డివిజన్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న నీటి వసతి, మరుగుదొడ్ల సదుపాయాలు, ఆహార నాణ్యత, వసతి గృహాల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలపై ఆయన సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు వసతులు కల్పించడంలో, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దూసుకొస్తున్న 'మొంథా'

(మొదటిపేజీ తరువాయి)

చేశామని, తద్వారా జీవనోపాధి కోల్పోతున్నట్లు వారు చెప్పారని కలెక్టర్ వివరించారు. ఇలాంటి ఐదు వేల కుటుంబాలను గుర్తించామన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బంది పడినట్లు ఆయన తెలిపారు. వీరికి అవసరమైన ఆర్థిక సహా యం చేస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు.

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో రెవెన్యూ సంస్థల పైన 'మీకోసం ' కార్యక్రమంలో అధిక సమస్యలు వస్తున్నట్లు గుర్తించామని కలెక్టర్ తెలిపారు. ఆన్‌లైన్‌లో అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతోనే కనిగిరి తహశీల్దార్‌ను సస్పెండ్ చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

27 నుండి 29 వరకు విద్యాసంస్థలకు సెలవులు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు,తహశీల్దార్లు, వివిధ శాఖల డివిజన్,మండల స్థాయి అధికారుల తో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 27 నుండి 29 వరకు వచ్చే తుఫాన్ ప్రభావంకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డి జి పి తుఫాన్ కు సం బంధించి అన్ని జిల్లా కలెక్టర్లు తో తుఫాన్ లో తీసుకోవలసిన చర్యలపై వీక్షణ సమావేశం ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారని తెలి పారు. తుపాను విధుల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే.. అలాంటి వా రిని తుపానుతో పాటుగా ఇంటికి పంపించడం జరుగుతుందని హెచ్చరించారు. సెలవులో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ సెలవులు రద్దు చేసుకొని విధుల్లో చేరాలన్నారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జెసికి సూచించారు. జిల్లాలోని 477 సచివాలయంలోని సిబ్బంది అందరూ 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు. ఉద్యోగులు అందరూ స్థానికంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో 1,888 అంగన్వాడీ కేంద్రాల్లోని సిబ్బంది, పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలలో డాక్టర్, సిబ్బంది తో పాటుగా అన్ని రకాల ముందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డియం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. ఈ నెల 27న జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని తుపాను వల్ల రద్దు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ షాప్ లకు ఆదివారం సాయంత్రానికి కల్లా రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ రానున్న ఐదు రోజులు బాపట్ల జిల్లా తీవ్ర తుపాను ప్రభావాన్ని ఎదుర్కోనేందుకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. జిల్లా కేంద్రం నుంచి సచివాలయాల వరకు అన్ని స్థాయిల్లో సహాయక చర్యల కోసం టీములను నియమించామన్నారు. తుపాను ప్రభావంతో దెబ్బతినే రహదారులను గుర్తించి రెవెన్యూ, పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజా ప్రయోజనం నిమిత్తం అవసరమైతే యుద్ధ ప్రాతిపదికన ట్రాఫిక్ డైవర్షన్ కు చర్యలు తీసుకుంటామన్నారు. పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలిస్తే ఆ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు సముద్రంలోకి ఎవరిని అనుమతించేది లేదని చెప్పారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు..

జిల్లా కలెక్టరేట్ లో ఈ నెల 27 న నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ను రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 27 నుండి 29 వరకు జిల్లాలో భారీ తుఫాన్ వల్ల భారీగా గాలులు, వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పిజిఆర్ఎస్‌ను రద్దు చేయడం జరిగిందని జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా సోమవారం జిల్లా కేంద్రానికి సమస్యల అర్జీలను అందజేసేందుకు జిల్లా కలెక్టరేట్ కు రావద్దని తెలిపారు.

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.678/2025
in
O.S.No.77/2008

Between:
కోటి వెంకయ్య (died) వగైరా ......పిటిషనర్స్
V/s
బోయిన ఆదిలక్ష్మి వగైరా ...... రెస్పాండెంట్స్

To
R12) మర్రి వెంకట నారాయణ, S/o శ్రీరాములు, వయసు 41 సం.లు, హిందూ, వ్యవసాయం, R/o చెరువు జమ్ములపాలెం, బాపట్ల DMC.

పై నెంబరు పిటిషనును, పిటిషనర్లు పిటిషన్ పరిహారం కొరకు దాఖలు చేయగా, సదరు పిటిషనులో మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు ది30-10-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీకోర్టు నందు ది:30-10-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీఆక్షేపణ తెలియజేయని ఎడల, పైపిటిషనును మీపరోక్ష మందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
వాయిదా తేదీ: 30-10-2025.

ASADI. SATYANARAYANA,
ADVOCATE
Door No. 13-17-1,Gopal Nagar,
KOTHAPET, Vetapalem Mandal

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.677/2025
in
O.S.No.77/2008

Between:
కోటి వెంకయ్య (died) వగైరా ....పిటిషనర్స్
V/s.
బోయిన ఆదిలక్ష్మి వగైరా .... రెస్పాండెంట్స్

To
R12) మర్రి వెంకట నారాయణ, S/o శ్రీరాములు, వయసు 41 సం.లు, హిందూ, వ్యవసాయం, R/o చెరువు జమ్ములపాలెం, బాపట్ల DMC.

పై నెంబరు పిటిషనును, పిటిషనర్లు పిటిషన్ పరిహారం కొరకు దాఖలుచేయగా, సదరు పిటిషనులో మీహాజరు నిమిత్తం శ్రీ కోర్టువారుది30-10-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టునందు ది:30-10-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ అక్షేపణ తెలియజేయని ఎడల, పై పిటిషనును మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
వాయిదా తేదీ: 30-10-2025.

ASADI. SATYANARAYANA,
ADVOCATE
Door No. 13-17-1,Gopal Nagar,
KOTHAPET, Vetapalem Mandal

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 67/2024
in
OS No : 162/2022

Between:-
కొల్లా భాస్కరరావు ....DHR
మరియు
ముప్వల సుబ్రమణ్యం ....JDR

పై నంబరు EP అమలులో DHR డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తం JDR తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్తిరాస్తిని వేలపు ఇస్తిహారు షరతులకు లోబడి ది.07-11-2025 తేది ఉదయం గం. 10-30ని.లకు లగాయతు పై కోర్టు నందు బహిరంగ వేలము జరుపబడును. కావున సదరు వేలంపాటలో పాల్గొనదలచినవారు పైకోర్టులో పైన తెలిపిన సమయము నందు హాజరు కాగలరు.

షెడ్యూలు:-

బాపట్ల జిల్లా (old (ప్రకాశం జిల్లా), SRO పర్చూరు-పర్చూరు మండలం, పర్చూరు గ్రామ సర్వేనెం 480/2, బ్లాకు నెం : 8, డోరు నెం : 8-592 సమీపంలో, 816.33 చ.గ.లకు స్థలమునకు హద్దులు :-
తూర్పు : కొల్లా శైలజ గారి ఆస్తి - F74.06
దక్షిణం : ముప్వల సాంబశివరావు వగైరాలు ఆస్తి - F118.00
పడమర : వెంకట పద్మావతి దాల్ మిల్ యొక్క ప్రహరీ గోడ - F 49.06
ఉత్తరం : శేషు మహల్ రోడ్- F 119.00
పై హద్దుల మధ్య గల మొత్తం స్తలం 816.33 చ.గలలోని 6 వాటాలలో JDRకు గల2 1/2 అవిభాజ్యపు వాటాల ఆస్తి 340.13 చ.గ. ఖాళీస్తలం.
DHR విలువ - 1400000/-
అమీనా విలువ - 1500000/-
JDR విలువ - nil
SRO **మార్కెట్ విలువ : 8,84338-00**
వేలం తేది :- 07-11-2025
తదుపరి విచారణ తేది:- 14-11-2025

శ్రీయుత కోర్టు వారి వారి ఉత్తర్వుల మేరకు

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీ రమణి
న్యాయవాదులు - పర్చూరు.

నోటీసు

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.676/2025
in
O.S.No.77/2008

Between:
కోటి వెంకయ్య (died) వగైరా ......పిటిషనర్స్
V/s
బోయిన ఆదిలక్ష్మి వగైరా ...... రెస్పాండెంట్స్

To
R12) మర్రి వెంకట నారాయణ, S/o శ్రీరాములు, వయసు 41 సం.లు, హిందూ, వ్యవసాయం, R/o చెరువు జమ్ములపాలెం, బాపట్ల DMC..

పై నెంబరు పిటిషనును, పిటిషనర్లు పిటిషన్ పరిహారం కొరకు దాఖలుచేయగా, సదరు పిటిషనులో మీహాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు ది30-10-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయముగా గాని, లేదా వకీలు ద్వారా గాని శ్రీ కోర్టునందు ది:30-10-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణ తెలియజేయని ఎడల, పై పిటిషనును మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
వాయిదా తేదీ: 30-10-2025.

ASADI. SATYANARAYANA,
ADVOCATE
Door No. 13-17-1,Gopal Nagar,
KOTHAPET, Vetapalem Mandal

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 1472/2022
IN
OS No : 253/2020

పల్లపోతు కళ్యాణ్ చక్రవర్తి వగైరాలు
... పిటిషనర్లు/ వాదులు
వర్సెస్
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
.... రెస్పాండెంట్ /ప్రతివాది

To
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
S/o లేటు లక్ష్మీనారాయణ వయసు 46సం, హిందూ, వ్యాపారం, R/o డోర్ నెంబర్ 8-464, నిర్మల్ నగర్ పార్కు పక్కన, నిర్మల్ నగర్,ఒంగోలు

పై నెంబర్ పిటిషన్‌లో నీకు నోటీసు నిమిత్తం తేది 04-11-2025కి వాయుదా అయియున్నది కావున మీరు తేది : 04-11-2025న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్ ఫోన్ : 9440390288

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 1469/2022
IN
OS No : 253/2020

పల్లపోతు కళ్యాణ్ చక్రవర్తి వగైరాలు
... పిటిషనర్లు/ వాదులు
వర్సెస్
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
.... రెస్పాండెంట్ /ప్రతివాది

To
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
S/o లేటు లక్ష్మీనారాయణ వయసు 46సం , హిందూ, వ్యాపారం,R/o డోర్ నెంబర్ 8- 464, నిర్మల్ నగర్ పార్కు పక్కన, నిర్మల్ నగర్, ఒంగోలు

పై నెంబర్ పిటిషన్ లో నీకు నోటీసు నిమిత్తం తేది 04-11-2025కి వాయుదా అయియున్నది కావున మీరు తేది 04-11-2025న పైకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్ ఫోన్ : 9440390288

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు

IA No: 474/2025
in
OS No : 289/2025

సుద్ధపల్లి కోటేశ్వరరావు .... వాది/పిటిషనర్
వర్సెస్
ఆరెంసుశీల మరియు వగైరాలు
.... ప్రతివాదులు/రెస్పాండెంట్స్

To
D5/R5) సుద్ధపల్లి వెంకటేశ్వర్లు
తండ్రి వెంకయ్య
D6/R6) పురాలశెట్టి బాయమ్మ
W/o వెంకటేశ్వర్లు
R/o రాచవారిపాలెం గ్రామం,
మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీకు నోటీసులు పంపిననూ ముట్టనందున కోర్టు వారు మీ నోటీసులు నిమిత్తం తేదీ:30-10-2025కి వాయిదా వేసియున్నారు కావున తేదీ:30-10-2025న ఉదయం గం.10.30 నిమిషాలకి పైకోర్టువారు ఎదుట స్వయంగా గాని న్యాయవాది ద్వారా గాని హాజరుపడి మీఆక్షేపణలు తెలుపుకొనవలెయను లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

K.V. రామాంజనేయులు
న్యాయవాది, ఒంగోలు
సెల్ : 9346422595

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 1471/2022
IN
OS No : 253/2020

పల్లపోతు కళ్యాణ్ చక్రవర్తి వగైరాలు
... పిటిషనర్లు/ వాదులు
వర్సెస్
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
.... రెస్పాండెంట్ /ప్రతివాది

To
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
S/o లేటు లక్ష్మీనారాయణ వయసు 46సం , హిందూ, వ్యాపారం, R/o డోర్ నెంబర్ 8- 464, నిర్మల్ నగర్ పార్కు పక్కన, నిర్మల్ నగర్, ఒంగోలు

పై నెంబర్ పిటిషన్‌లో నీకు నోటీసు నిమిత్తం తేది 04-11-2025కి వాయుదా అయియున్నది కావున మీరు తేది 04.11.2025 న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్ ఫోన్ : 9440390288

CPC U/0R 1, RULE 10 NOTICE

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 33/2025 in
IA No : 34/2024 in
O.S No : 150/19

Between:-
మైలా జగదీశ్వరి ..... పిటీషనరు
V/s
మైలా శిరీషా వగైరాలు ...... రెస్పాండెంట్లు

To,
R5) ఊటుకూరి సుబ్బులు W/o శేషగిరి
శివాలయం దగ్గర, కారంచేడు గ్రామము
Parchoor DMC

పై నెంబరు దావాలోని IA 33 /2025 u/or 1 Rule 10 నోటీసులు మీకు ఎన్ని సార్లు పంపినను జారీ కానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు IA No:33 /2025 పిటీషనులో మీహాజరు నిమితం ది.31-10-2025నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదాహరించిన మీరు పై కోర్టు నందు ది:31-10-2025న ఉదయం గం 10.30 ని.లకు . హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీపరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియ పరచడమైనది.

వాయిదా తేదీ : 31-10-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
పిటిషనరు తరుపు న్యాయవాది
Cell. No 9440638201

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA No : 1470/2022
IN
OS No : 253/2020

పల్లపోతు కళ్యాణ్ చక్రవర్తి వగైరాలు
... పిటిషనర్లు/ వాదులు
వర్సెస్
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
.... రెస్పాండెంట్ /ప్రతివాది

To
చలువాది వెంకట నాగ రఘురామ గుప్తా
S/o లేటు లక్ష్మీనారాయణ వయసు 46సం , హిందూ, వ్యాపారం, R/o డోర్ నెంబర్ 8- 464, నిర్మల్ నగర్ పార్కు పక్కన, నిర్మల్ నగర్, ఒంగోలు

పై నెంబర్ పిటిషన్‌లో నీకు నోటీసు నిమిత్తం తేది 04-11-2025కి వాయుదా అయియున్నది కావున మీరు తేది 04-11-2025న పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 నిమిషాలకు స్వయంగా గాని మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను లేనియెడల మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
అడుసుమల్లి రామయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్ ఫోన్ : 9440390288

అనుమానాస్పద స్థితిలో వీఆర్‌ఏ మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

వీఆర్‌ఏ అనుమానస్పద స్థితిలో మతి చెందడం కలకలం రేపింది. అందిన వివరాల ప్రకారం... పల్నాడు జిల్లా ఈపూరు మండలం ఆరే ముప్పాళ్ళ గ్రామానికి చెందిన శామ్యూల్ (57) మార్కాపురం తహశీల్దారు కార్యాలయ పరిధిలోని చిర్రిబండ గ్రామ వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్నాడు. మార్కాపురం హైస్కూల్ సమీపంలో ఇల్లు అద్దెకు తీసుకొని ఒంటరిగా ఉంటున్నాడు. శనివారం తన గదిలో ఒంటి మీద దుస్తులు లేకుండా మతి చెంది ఉండటాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకుందున్న ఎస్ఐ మహమ్మద్ బాషా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన శామ్యూల్

గల్లంతైన విద్యార్థి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - చీమకుర్తి

చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడు–తొర్రగుడిపాడు గ్రామాల మధ్యలోని ముదివాగులో గల్లంతైన మైనంపాడు డైట్ కళాశాలకు చెందిన విద్యార్థి కాకి అరవింద్ (19) మృత దేహం శనివారం లభ్యమైంది. వర్షాల నేపథ్యంలో డైట్ కళాశాలకు శుక్రవారం సెలవు ప్రకటించారు. కాకి అరవింద, బైర్ల చందు, ఆర్. స్టాలిన్ చీమకుర్తి సమీపంలోని పల్లామల్లి కొండల వద్ద ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో మునిగేందుకు బైకు పై బయలు దేరారు. ముదివాగు వద్దకు వచ్చే సరికి అది ఉధతంగా ప్రవహిస్తుంది.దీంతో బైకును ఒడ్డున ఆపి లోతు చూసేందుకు వాగులో దిగారు. అదే సమయంలో ఎర్రగుడిపాడు చెందిన రైతు బైకుపై మేతమోపు తీసుకుని వస్తున్నాడు. ఆయనకు సైడ్ ఇచ్చే క్రమంలో విద్యార్థులకు పక్కకు జరిగారు. అక్కడ లోతు ఎక్కువగా ఉండటంతో నీట మునిగారు. ఒకరినొకరు కాపాడుకునే ప్రయత్నంలో అరవింద్ (19) గల్లంతయ్యాడు. బైర్ల చందు, స్టాలిన్ ప్రమాదం నుంచి బయటపడ్డారు. అరవింద్ మతదేహం కోసం స్థానిక ఎస్ఐ కృష్ణయ్య, తహశీల్దారు బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. చివరకూ వాగు నుంచి కిలోమీటర్ దూరంలో అరవింద్ మతదేహం లభ్యమైంది. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మృతుడు అరవింద్ మైనంపాడు డైట్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. గిద్దలూరు మండలం అంకాలమ్మ పల్లె స్వగ్రామం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన అరవింద్

డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

ముందు వెళ్తున్న లారీని బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన మార్కాపురం సమీపంలోని ఇసుక దర్శి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై శనివారం చోటు చేసుకుంది. హైవే పోలీసుల కథనం ప్రకారం... తమిళనాడు రాష్ట్రం, కృష్ణగిరి, జిల్లా కక్కడసాం గ్రామానికి చెందిన వెంకటేష్ బొలెరో వాహనంలో చామంతి పూలు తీసుకొని గుంటూరుకు వెళ్తున్నాడు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి ముందుకు లారీని ఢీకొన్నాడు. దీంతో వెంకటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగ్రాతుడిని హైవే పోలీసులు మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మొక్కుబడి తనిఖీలతో ప్రయోజనమెంత.?

(మొదటిపేజీ తరువాయి)

చూస్తే ఏమీ తేలదని స్పష్టం చేస్తున్నారు. ఆర్టీసీలో నడిపే ఒల్కో కంపెనీ బస్సును తనిఖీ చేసి ఫిట్‌నెస్‌తో పాటు జనరల్ సర్వీసు చేయాలంటే కంపెనీకి పంపాలి. అప్పుడు అక్కడ అన్నీ పరిశీలించి రూ.5 లక్షలు బిల్ వేసేవాళ్లు. ఆర్టీసీ నుంచి ఈ చెల్లింపులు జరిగేవి. ఇప్పుడు అలా కంపెనీలకు పంపి సర్వీసు చేస్తున్నారా? అంటే కనిపించడం లేదు. బస్సుల్లో ఏదైనా సాంకేతిక సమస్య వస్తే గానీ సర్వీసుకు పంపే పరిస్థితి. తిరిగినంత కాలం తిప్పుతూనే ఉంటారు. దీని వల్లనే ప్రైవేటు బస్సులు కొంత కాలానికి ఫిట్‌నెస్ తగ్గిపోయి ప్రమాదాలకు గురవుతుంటాయి. పైగా బస్సుల్లో పార్సిల్స్ వ్యవస్థ వచ్చాక మోటారు సైకిళ్ళు, సెల్‌ఫోన్లు, పేలడానికి అవకాశం ఉన్న వస్తువులను కూడా ప్రైవేటు ట్రావెల్స్‌కే వేస్తున్నారు. ఆర్టీసీలో అనుమతించరు. ఇలాంటివి కూడా ప్రమాదాలకు కారణాలుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రైవేటు బస్సులను ఆయా కంపెనీలకు పంపి తనిఖీలు చేస్తేనే వాటి భవితవ్యం తేలనుంది. రోడ్లపై తిప్పడానికి పనికొస్తాయా? లేదా? తెలుస్తుందని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు.

రైతు కష్టం నీటిపాలు

(మొదటిపేజీ తరువాయి)

వర్షాలతో ప్రధానంగా పెద్దారవీడు, మార్కాపురం, తర్లుపాడు, కంభం, అర్ధవీడు, మద్దిపాడు, పొదిలి, కొనకనమిట్ల, దొనకొండ, కురిచేడు, రాచర్ల, గిద్దలూరు, బేస్తవారిపేట, పుల్లలచెరువు, యర్రగొండపాలెం, వెలిగండ్ల, హెచ్ఎంపాడు, సిఎస్‌పురం, పామూరు, కనిగిరి, కొత్తపట్నం మండలాలలోని రైతులకు నష్టం వాటిల్లింది. మార్కాపురం మండలంలో అత్యధికంగా 3260 మంది రైతులు, పెద్దారవీడులో 1309, వెలిగండ్లలో 1278 మంది రైతులు, రాచర్ల మండలంలో 425 మంది రైతులు నష్టపోయారు. ఆయా మండలాలలో జరిగిన పంట నష్టాలపై ప్రాథమిక అంచనాలను జిల్లా వ్యవసాయ అధికారులు కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు.

ప్రైవేటు స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కొండపి

ప్రైవేటు స్కూల్ బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. అందిన వివరాల ప్రకారం.. భారీ వర్షాలకు అట్లేరు వాగు పొంగి ప్రవహిస్తుండంతో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది వాగుకు ఇరువైపులా ముల్లకంచెను వేసి రాకపోకలు నిలిపివేశారు.శనివారం వాగులో నీటి ఉధృతి తగ్గింది. ఈ క్రమంలో కొండపి నుంచి విద్యార్థులను తీసుకొని బస్సు అనకర్లపూడికి వెళ్తుంది. అట్లేరు వద్ద మార్జిన్‌లోకి దిగడంతో బస్సు ఓ వైపు ఒరిగింది. డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలుపుదల చేశాడు. అదే సమయంలో అటువైపుగా వెళ్తున్న వాహనదారులతో సహాయంతో పిల్లలను బస్సులోంచి కిందకు దించారు. అనంతరం క్రేన్ సహాయంతో బస్సును బస్సును బయటకు తీశారు. పిల్లలకు ఎమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ ప్రేమ్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

చెరువులను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి- పొన్నలూరు : మండల పరిధిలోని విప్పగుంట, పెద్ద వెంకన్నపాలెం గ్రామాలలోని ఇరిగేషన్ చెరువులను ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ చెరువుల్లో 10 శాతం మాత్రమే నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో చెరువులను పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎం.స్రవంతి, డిప్యూటీ ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ, కలెక్టర్

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని విజనంపాడుకు చెందిన లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులను కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు శనివారం అందజేశారు. అనారోగ్యంతో వైద్యం కోసం బాధపడే పేదలకు సిఎం సహాయ నిధి వరమని అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు ఎన్ రంగయ్య చౌదరి, విజనంపాడు మాజీ సర్పంచ్ వజ్జా సుబ్బారామయ్య, మహీధర్, వీరయ్య పాల్గొన్నారు.



రోటరీ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

రోటరీ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - పంగులూరు

గత సెప్టెంబర్‌లో కంటి ఆపరేషన్ చేయించుకున్న 30 మందికి రోటరీ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్ళజోళ్ళు శనివారం పంపిణీ చేశారు. స్థానిక రోటరీ భవన్ వద్ద జరిగిన కార్యక్రమంలో కొత్తగా 25 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో ఏడుగురికి కంటి ఆపరేషన్లు చేయాలని వైద్యులు సూచించినట్లు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, రాయిని రామారావు తెలిపారు. రోటరీ ద్వారా ప్రతినెల చివరి శనివారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని పేదలు ఉపయోగించుకోవాలని కోరారు. ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడమే కాకుండా కళ్ళజోళ్ళు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఈపాటికే తమ క్లబ్ ద్వారా గత 18ఏళ్ల నుండి ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెదకాకాని శంకర్ నేత్రాలయం వైద్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శంకర్ నేత్రాలయ వైద్యులు డాక్టర్ మనోజ్, విఆర్ఒ ఎం రవి, క్యాంపు చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, పోలిశెట్టి సీతారామయ్య, గుర్రం ఆంజనేయులు, ఇ సుబ్బారావు, పోతిన ప్రసాద్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల



డిఈఓ పురుషోత్తం

ప్రభుత్వ పాఠశాల విద్య మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వ, ప్రభుత్వ ఆధారిత పాఠశాలల్లో 7వ తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎడ్యుకేషనల్ ఎపిఫని మెరిట్ టెస్ట్ 2026 (ఈఈఎంటీ) ఆన్‌లైన్ పరీక్షకు నవంబరు 14లోపు దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ ఎస్ పురుషోత్తం శనివారం తెలిపారు. ప్రిలిమ్స్, మెయిన్స్ దశల్లో జరిగే పరీ క్షల్లో ప్రిలిమ్స్ పరీక్షను పాఠశాల వద్ద గానీ, ఇంటి వద్ద గానీ ఆన్‌లైన్‌లో వ్రాసుకోవచ్చని తెలిపారు. మెయిన్స్ పరీక్ష మాత్రం 13 ప్రధాన కేంద్రాల్లో రాయాల్సి ఉంటుందని అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.30వేలు, రూ.25వేలు, రూ.20వేలు, 7వ తరగతి విద్యార్థులు రాసే పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన రూ.8వేలు, రూ.6వేలు, రూ.4వేలు చొప్పున, 7వ తరగతి విద్యార్థులకు వరుసగా రూ.5వేలు, రూ.4వేలు, రూ.3వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో సలిచిన విద్యార్థులకు మెమొంటో, ప్రశంసా పత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

27న ఇంకొల్లులో శనగ రైతుల సదస్సు

ప్రజాశక్తి - పంగులూరు



రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

గతేడాది నుండి శనగ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో శనగ రైతును ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. స్థానికంగా శనివారం ఆయన మాట్లాడారు. శనగ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 27న ఇంకొల్లులోని కో ఆపరేటివ్ బ్యాంకు వద్ద జరిగే సదస్సులో శనగ రైతులు పాల్గొని అన్నారు. గతేడాది తెల్ల శనగలు రూ.10 వేలు పలికిందని అన్నారు. కొనుగోలు మాత్రం నామమాత్రంగానే జరిగాయని అన్నారు. కౌలు, ఇతర పెట్టుబడి ఖర్చులు ఇటీవల విపరీతంగా పెరిగాయని అన్నారు. తెగుళ్ల వల్ల పంట పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు. ఎర్ర శనగలు రూ.8 వేలు, తెల్ల శనగలు రూ.10 వేలు ధరకు అమ్ముకుంటేనే రైతుకు గిట్టుబాటు కానీ పరిస్థితి ఉందని చెప్పారు. పదేళ్ల క్రితం ఎర్ర శనగలు రూ.7,600 చొప్పున ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశ అవసరాలకు సరిపడా ఆహార పంటలు పండనప్పుడు సరుకులు ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకోవటం, దేశంలో అధిక ఉత్పత్తి జరిగినప్పుడు ఎగుమతులు చేసి పండించిన రైతులు, వినియోగదారులను ఆదుకోవడం ప్రభుత్వాల బాధ్యతని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శనగ రైతులను ఆదుకునే చర్యలు చేపట్టకపోగా, ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే సరుకులపై దిగుమతి సుంకాన్ని ఎత్తివేశాయని చెప్పారు. దీనివలన ఆస్ట్రేలియా, కెనడా దేశాల నుండి శనగలు ఇబ్బడి ముబ్బడిగా దిగుమతి అవుతున్నాయని అన్నారు. ఫలితంగా ఇక్కడ పండిన శనగలు కొనే నాధుడే లేకుండా పోయి, ధరలు దారుణంగా పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావాలంటే రైతులు సమైక్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. విదేశీ దిగుమతులు ఆపించటం లేదా ప్రభుత్వమే బోనస్సు ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సుకు రైతులు హాజరు కావాలని కోరారు.

పర్చూరు : సెనగ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతూ 27న ఇంకొల్లులో రైతు సదస్సు జరుగుతుందని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య, నాయకులు ఎం డేవిడ్ తెలిపారు. రైతులు, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సదస్సు జయప్రదం చేయాలని కొమ్మినేని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం

ప్రజాశక్తి - పర్చూరు



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, పర్చూరు, బాపట్ల రోడ్డు ఆధునికరణకు రూ.5కోట్ల నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. పర్చూరు, బాపట్ల ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి చెరుకూరులో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. పనుల ప్రారంభ శిలాఫలకం ఆవిష్కరించారు. గ్రామంలో రూ.45 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించారు. ముస్లిం స్మశాన వాటికకు వెళ్ళే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరుకూరులో మంచి నీటి కొరత, డ్రైనేజీ సమస్యలపై కలెక్టర్‌ను గ్రామానికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలపై చర్చించినట్లు చెప్పారు. డొంక రోడ్లు, లింకు రోడ్లు బాగు చేస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి రూ.5కే సురక్షిత నీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పొగాకు రైతుల సమస్యలు బాధ్యతగా తీసుకున్నామని, ఇప్పటి వరకు 90 శాతం నగదు రైతుల ఖాతాల్లో జమైందని తెలిపారు. ఇంకా 10 శాతం నిధులు త్వరలోనే విడుదల అవుతాయన్నారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి ఆదుకుందని అన్నారు. చెరుకూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల్లో ఇటీవల ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీ లించారు. విద్యార్థులతో ముచ్చటించారు. చెరుకూరు గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం తన కర్తవ్యం అన్నారు.

మల్లె తోటల్లో చీడపీడల నివారణ

ప్రజాశక్తి - బాపట్ల



దత్తత గ్రామాన్ని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు

ఇసుక నేలల్లో సన్న, చిన్న కారు రైతులు సాగు చేసే మల్లె తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టి మల్లెపూల సాగులో అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ కళాశాల వ్యవసాయ విస్తరణ విభాగం అధిపతి, దత్తత గ్రామ కన్వీనరు ఎం రమాదేవి రైతులకు సూచించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల దత్తత గ్రామమైన చీరాల మండలం కావూరువారిపాలెంలో రైతులు సాగు చేస్తున్న పూల తోటలను అధ్యాపకులు, విద్యార్థినులు సందర్శించారు. అధిక పూల దిగుబడులు సాధనకు మల్లె, సన్నజాజి తోటల్లో ఆకుముడత నివారణ చేపట్టాల్సిన చర్యలు వివరించారు. కార్యక్రమంలో విజయ ప్రకాష్, సి సంధ్యారాణి, జి విజయ్ కుమార్, ఉష, స్నేహ, మౌనిక పాల్గొన్నారు.

ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలి

ప్రజాశక్తి - వేమూరు



వాలిపోయిన పంటను పరిశీలిస్తున్న ఎడిఎ లక్ష్మి

మండలంలోని బూతుమల్లి, జంపని గ్రామాల్లో రేపల్లె ఎడిఎ ఎ లక్ష్మి క్షేత్ర సందర్శన చేశారు. వర్షపు ముంపునకు గురైన వరి పొలంలోని నీటిని అంతర్గత కాల్వల ద్వారా బయటికి తీయాలని తెలిపారు. నిలిచిన లేకా పడిపోయిన పంటలో కంకిలో మొలకలు కనపడితే 5శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఎఒ ప్రేమ సాగర్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు

గిరిజన విద్యకు పెద్దపీట : ఏలూరి

ప్రజాశక్తి - పర్చూరు

గిరిజన విద్యార్థుల విద్యా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుందని కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం ప్రక్కన గిరిజన గురుకుల పాఠశాల (బాలురు)లో రూ.5.30 కోట్లతో అదనపు వసతుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డైనింగ్ హాల్, హాస్టల్ గదుల వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడమే లక్ష్యంగా గురుకుల పాఠశాలల అభివృద్ధి చేపట్టిందని అన్నారు. నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరింత అనుకూలంగా ఉంటుందని అన్నారు. అమ్మకువందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు తల్లి బ్యాంకు ఖాతాకు జమచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కిట్టు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్, ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, డిఆర్డిఎ పిడి లవన్న, తహశీల్దారు బ్రహ్మయ్య, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షంషుద్దీన్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ హుస్సేన్, ఆర్టిడి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణ, డిసీ చైర్మన్ పొద వీరయ్య, నాయుడు హనుమంతరావు, రంగయ్య, డిఇ సృజన, పాఠశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



బల్లకట్టు ప్రారంభిస్తున్న ఏలూరి సాంబశివరావు

ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఏలూరి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పరపాలెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని, మౌలిక వసతులు, సమగ్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గ్రామంలోని కృష్ణ వెస్టన్ డెల్టా కాలుపై గ్రామస్తుల సౌకర్యార్థం రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన బల్ల కట్టును ఆయన శనివారం ప్రారంభించారు. త్వరలో గ్రామానికి ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం చేపడతామని అన్నారు. అంతర్గత రోడ్లు, స్మశాన వాటిక రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజల అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. మండలంలోని చెరుకూరు, ఉప్పరపాలెంలో బల్ల కట్టు ప్రారంభించారు.



వైద్యశాల పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ విజయమ్మ

చెరుకూరు వైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని చెరుకూరు పిహెచ్‌సి నందు డీఎంహెచ్ఒ డాక్టర్ ఎస్ విజయమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్యశాల రిజిస్టర్లు, ఆసుపత్రి వసతులు, పరిసరాలు పరిశీలించారు. వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యాధికారి, ఉప్పుటూరు ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, హెచ్ఈఓ సత్యనారాయణ, సూపర్వైజర్లు, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు కొండపి నియోజకవర్గంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. టంగుటూరు మండలంలో మూసినది, జరుగుమల్లి మండలంలో పాలేరు, శింగరాయకొండ మండలంలో మన్నేరు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పాలేరు బిట్రగుంట సప్లై ఛానల్ ఉధీతంగా ప్రవహించడంతో జరుగుమల్లి, శింగరాయకొండ మండలంలోని చెరువుల్లోకి నీరు చేరింది. నెల్లూరు జిల్లా రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి నీరు ఉధృతంగా వస్తుంది. దీంతో రాళ్లపాడు గేట్లు ఎత్తడంతో మన్నేరుకు నీరు వస్తుంది.



శింగరాయకొండలో ఉధృతంగా ప్రవహిస్తున్న మన్నేరు

లోతట్టు ప్రాంతాలు జలమయం

నాగులుప్పలపాడు : తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమం అయ్యాయి. ఉప్పుగుండూరులోని పరబీడు కాలనీ, హైస్కూల్ ప్రక్కన ఉన్న మసీదు కాలనీలో ఇళ్లలోని నీరు చేరింది. నాగులుప్పలపాడు – ఇంకొల్లు రోడ్డులోఉన్న ఎస్‌టి కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో కాలనీ వాసులను హైస్కూల్ ఆవరణలోకి తరలించారు. రెవెన్యూ సిబ్బంది వారి నిత్యావసర సరకులు అందజేశారు. చదలవాడ ఎస్‌టి కాలనీ వాసులను సచివాలయాన్ని తరలించారు. కొత్తకోట వాగు పొంగి ప్రవహిస్తుంది. ఈ నేపత్యంలో మంతా తుఫాను ప్రభవం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు రావడంతో తహాశీల్దారు ప్రవీణ్ కుమార్, ఎంపిడిఒ రవికుమార్ అప్రమత్తమయ్యారు. కనపర్తి తీర ప్రాంతాల్లో పర్యటించారు. తుఫాను ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు పునరావాస కేంద్రాలకు తరలించారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ నిత్యావసర సరుకులు అందజేశారు. వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించారు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని ప్రజలకు సూచించారు.



హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న జాన్ సుబ్బారెడ్డి

శ్రేష్ఠ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలులోని టిడిపి కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన శ్రేష్ఠ చిల్డ్రన్ హాస్పిటల్ శనివారం ప్రారంభించారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన హాస్పిటల్‌ను ఎస్కోలు ప్రార్థనా మందిరం సేవకులు బ్రదర్ జాన్ సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గుంటూరు రామచంద్ర చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జక్రయ్య ఆసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ జాకబ్ జక్రయ్య, డాక్టర్ ఎన్‌టిఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్. అప్పాల నాయుడు, నగరానికి చెందిన పలువురు వైద్యులు, అధికారులు సన్నిహితులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దిన ఈ హాస్పిటల్, ప్రజలకు ముఖ్యంగా చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించనుందని నిర్వాహకులు డాక్టర్ డేవిడ్ విలియమ్స్ (పీడియాట్రిక్స్), డాక్టర్ కె. రాధిక (కమ్యూనిటీ మెడిసిన్) తెలిపారు. ఈ కార్యక్రమంలో రిషిత, శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు.



జేసీని సత్కరిస్తున్న జయంత్ బాబు

జేసీని కలిసిన జయంత్ బాబు

ప్రజాశక్తి- మద్దిపాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొగాకు ఉత్పత్తి దారుల సహకార సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు సమాఖ్య గౌరవపర్సన్ ఇన్‌ఛార్జి, జాయింట్ కలెక్టర్ గోపాలకష్ణను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.జేసీ కార్యాలయంలో ఆయనను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య ఎమ్‌డి నర్రా సురేంద్ర బాబు, సిఇఒ జి. హరనాథ్, దొడ్డవరపాడు ఉప సర్పంచి ముళ్ళూరి మురళి పాల్గొన్నారు.

ప్రొఫెషనల్ టాక్స్ పెనాల్టీలు రద్దు చేయాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఎల్ఐసి ఏజెంట్లకు విధించిన ప్రొఫెషనల్ టాక్స్ పెనాల్టీలు రద్దు చేయాలని కోరుతూ ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఒఐ) ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి శనివారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్టేట్ టాక్స్ డిపార్ట్‌మెంట్ గత నాలుగు సంవత్సరాల బకాయిలను(పెనాల్టీ) చెల్లించాలని ఒత్తిడి చేస్తోందని. లేదంటే బ్యాంక్ అకౌంట్లను సీజ్ చేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలుగా ఏజెంట్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ఇప్పుడు ఒక్కసారిగా బకాయిలను కట్టాలని డిమాండ్ చేయడం క్షోభ కలిగిస్తుందని తెలిపారు. సమస్యను ఆర్థిక శాఖ మంత్రి, కార్యదర్శి దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తారని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రావు, ఒంగోలు బ్రాంచి నాయకులు యం.వెంకటేశ్వర్లు, డి.మధుబాబు, యం.కమలాకర్, కె.వెంకటేశ్వర్లు, సిహెచ్. నరసింహారావు, డి.పురుషోత్తం, యం.నారాయణ రెడ్డి, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



శ్రీవారి దర్శనంలో దామచర్ల సత్య, వారి కుటుంబ సభ్యులు

శ్రీవారిని దర్శించుకున్న సత్య

ప్రజాశక్తి-టంగుటూరు

తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామిని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యన్నారాయణ తమ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని తాను వేడుకున్నట్లు తెలిపారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వారిలో టిడిపి సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టంగుటూరు మండలం, తూర్పు నాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి చేతుల మీదుగా శనివారం అందజేశారు. మొత్తం 71 మంది లబ్ధిదారులకు రూ.37.88 లక్షల విలువైన చెక్కులు మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నిడమానూరు సంగిల్‌విండో అధ్యక్షుడు ముక్తినేని హరిబాబు, ఆలకూరపాడు గ్రామ టిడిపి అధ్యక్షుడు నార్నె మోహనరావు, అన్నవరపు మోహనరావు, మిరియాల ఆంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి- కొత్తపట్నం

తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు మండలంలో దెబ్బతిన్న పంటలను సర్వే చేసి బాధిత రైతులకు నష్టపరిహారం అందజేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. భారీ వర్షాలకు వరి, చేమ, జూటు, నువ్వు, ఆకుకూరలు, కూరగాయలు, పూల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. అల్లూరు గ్రామంలో నీట మునిగిన వరి పంటను సిపిఎం మండల కార్యదర్శి ఎస్.స్వామి రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరు గ్రామంలోని ఎనిమిది వందల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు తెలిపారు. భారీ వర్షాలకు 200 ఎకరాల్లో పంట నీట మునిగినట్లు తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీను, బి.బ్రహ్మయ్య, టి.ప్రసాదు రైతులు పాల్గొన్నారు.



అల్లూరులో పంట పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

పాఠశాలలను తనిఖీ చేసిన డిఇఒ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గాడిపర్తి వారి పాలెం, బండ్లమూడి, పి.నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలలో విద్యా విషయాలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డులను పరిశీలించారు. గాడిపర్తి వారి పాలెం మరియు పి. నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నిర్వహణ పట్ల డిఇఒ అసంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం బండ్లమూడి పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు నరసింహారావు, శివాజీ, వివిధ క్లస్టర్ హెడ్మాస్టర్లు ఎన్‌విఎస్. కుమార్, భాస్కర శాస్త్రి, సిఆర్‌పిలు మాలకొండయ్య, ఏడుకొండలు, జయరావు, పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కొండపి : రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ఈనెల 29,30 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న వ్యాసరచన, క్విజ్ పోటీలకు మండల పరిధిలోని ఎపిఆర్ఎస్‌డబ్ల్యు విద్యార్థినులు ఎంపికైనట్లు ఎంఇఒలు సురేఖ, రామారావు తెలిపారు. మండల స్థాయిలో శనివారం నిర్వహించిన పోటీలలో ఏ.లక్ష్మీ ప్రణతి, ఎం.జాహ్నవి, ఏ.ఇందు ప్రతిభ చూపి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.సామ్యూల్, వి.సూసన్న కుమార్, ప్రధానోపాధ్యాయుడు, హనుమంతరావు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి :

కొండపి పొగాకు వేలం కేంద్రానికి కస్టర్ పరిధిలోని మిట్టపాలెం గ్రామానికి చెందిన రైతులు 706 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 397 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాలతో 309 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.320, కనిష్ట ధర రూ.70, సరాసరి ధర రూ. 167.38 పైసలు పలికింది. వేలంలో 11 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు రెజ్లింగ్ పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా 69వ స్కూల్ గేమ్స్ ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ మరియు జూడో క్రీడలు అండర్–14, అండర్–17 పోటీలు కొత్తపట్నం మండలం గమళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు డాక్టర్ చెక్క వెంకటేశ్వర్లు, ఏ. శిరీష కుమారి శనివారం తెలిపారు. గ్రీకో రోమన్ మరియు ఫ్రీ స్టయిల్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.బాలురు, బాలికలకు వేర్వేరుగా పోటీలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని పాఠశాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్ : పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఎస్‌పి కార్యాలయంలో పోలీసు సిబ్బందికి శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లాలోని సివిల్, ఎఆర్, స్వాట్ టీం మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పాత్ర అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరఫున ప్రశంసాపత్రాలు మరియు బహుమతులు అంద జేయనున్నారు. పోటీలను ఎఆర్ డిఎస్‌పి కె.శ్రీనివాస రావు, ఐటికోర్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణా రెడ్డి, ఎఆర్ ఎస్ఐలు పాల్గొన్నారు.

గిరిజనులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామపంచాయతీలోని గిరిజనులకు టిడిపి నాయకులు అండగా నిలిచారు. తుఫాను కారణంగా ఉపాధి కోల్పోయిన గిరిజనులకు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిచ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సూచనల మేరకు గిరిజన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 16 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. మాజీ సర్పంచి బాయిరెడ్డి వెంకట మురళీధర్ రావు , టిడిపి యువ నాయకులు నూతలపాటి చైతన్య ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ శ్రీను, కావూరి రవి, కానాల సురేష్, పాల్ చందర్రావు, మల్లవరపు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల పరిశీలిస్తున్న ఎంపిడిఒ స్వరూపరాణి

నూజిళ్లపల్లి పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని నూజిళ్ళపల్లి యుపి పాఠశాలను ఎంపిడిఒ కె స్వరూపరాణి శనివారం సందర్శించారు. అల్పపీడనం కారణంగా కురిసిన వర్షాలకు నూజిల్లపల్లి గ్రామాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లను పరిశీలించారు. మంచి వాతావరణంలో ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జంపని వెంకటేశ్వరరావు, వి ఏడుకొండలు, కేమా వీరాంజనేయులు, అంగన్‌వాడీ కార్యకర్త శ్రీదేవి, సుబ్బాయమ్మ పాల్గొన్నారు.



వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పోలీసు సేవలపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

సమాజంలో పోలీసు సేవలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన అవసరమని సిఐ సుబ్బారావు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శక్తి టీం సభ్యులు పోలీసుల సేవలు, శక్తి టీం విధులు అంశంపై అవగాహన కల్పించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసులు అందిస్తున్న సేవలు, విధులపై పట్టణంలోని కెజిఎం హైస్కూలులో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. లైంగిక వేధింపులు, మహిళా భద్రత, సామాజిక బాధ్యత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. చట్టం, భద్రత, గౌరవం వంటి విలువలపై అవగాహన అవసరం అన్నారు. కార్యక్రమంలో శక్తి టీం ఎస్ఐ హరిబాబు, కానిస్టేబుల్ సుబ్బారావు, హెచ్ఎంలు సాల్మన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పేకాట జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని కొప్పెరపాడు గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ వద్ద పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు డ్రోన్‌ను ఉపయోగించి పేకాట రాయుళ్లను గుర్తించి అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. వీరి నుండి రూ.11వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

బంగాళాఖాతంలో తుఫాను ప్రభావం ఉందని తహశీల్దార్ వి శ్రీనివాసరావు అన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ తుఫాను సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అధిక వర్షాలు కురిస్తే అత్యవసర సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. డిప్యూటి తహశీల్దార్ ఆర్ కుమారి పాల్గొన్నారు.

తిరుపతి రైల్లో గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల రైల్వేస్టేషన్లో పూరి – తిరుపతి రైలు నెంబరు (17479) జనరల్ బోగీలో ఈగల్ టీం పోలీసులు తనిఖీ నిర్వహించారు. తనిఖీలో 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రైల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌బి సిఐ రాంబాబు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ రవి, చీరాల వన్ టౌన్ ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఉమెన్ పీఎస్ సునీత, బాపట్ల జిఆర్‌పి ఎస్ఐ సరస్వతి, స్వప్న, పావని, బాపట్ల ఆర్‌పిఎఫ్ ఎస్ఐ ఎస్ఎంకె రెడ్డి, జిఆర్పి ఎస్ఐ కొండయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గిట్టుబాటు లేక శనగ రైతుల దిగాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా గుంటూరు, కర్నూలు జిల్లాల్లో శనగ సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధరకు అమ్ముడు పోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడేళ్లుగా గిట్టుబాటు ధర రాక శనగ నిలవ్వలు శీతల గుడ్డంగులలోనే మేరు కున్నాయి. గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఉసూరు మంటున్నారు. గతంలో మార్క్‌ఫెడ్ ద్వారా శనగలు కొనుగోలు చేసిన ప్రభుత్వం ప్రస్తుతం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తెల్ల ఎర్ర శనగలు 8 లక్షల క్వింటాలు కోల్డ్ స్టోరేజీ లెక్కల ప్రకారం ఉన్నట్లు సమాచారం. పదేళ్ల క్రితమే క్వింటా రూ.9వేలు అమ్మిన ఎర్ర శనగలు, రూ.10వేలు అమ్మిన తెల్ల సెనగల ధర ప్రస్తుతం రూ.5,600 వ్యాపారం జరుగుతుంది. రెంటిని ఒకే ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ ద్వారా తెల్ల, ఎర్ర శనగలు రెండు రకాలు క్వింటాలు కనీసం రూ.9 వేల కైనా కొనుగోలు చేస్తే రైతులు నష్టాల ఊబి నుంచి బయటపడే పరిస్థితి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 8 లక్షల టిక్కీలుపైగా శనగల నిల్వలు ఉన్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్చూరు డివిజన్ తోపాటు నాగులుప్పలపాడు మండలం ఒంగోలు ప్రాంతం, గుంటూరు జిల్లా పెదనందిపాడు, చిలకలూరిపేట, తాటిపర్తి తదితర ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా రైతులు శనగ సాగు చేస్తున్నారు. పత్తి, మిరప పంటలు దెబ్బతిన్న తినడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో మెట్టకు అనువుగా ఉండే మాగాణి భూములను సైతం గిట్టుబాటుగాక శనగ పంట సాగుకు రైతులు మళ్లించారు. మొదట్లో ప్రభుత్వం వ్యవసాయ శాఖ కూడా శనగ పంట సాగును ప్రోత్సహించింది. ఇక్రిశాట్, లాం ఫారం ద్వారా రైతులకు అవగాహన కలిగించి శనగ సాగు ప్రోత్సహించారు. దశాబ్ద కాలానికిపైగా శనగ పంట రైతులకు అనుకూలంగానే ఉన్నప్పటికీ అప్పుడప్పుడు ధరలతో పాటు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురీది నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. గత మూడేళ్లుగా శనగ సాగు రైతుల పరిస్థితి పరిశీలిస్తే శీతల గడ్డంగుల్లో శనగల నిల్వలు మగ్గుతూ ఉన్నాయి.



శనగ నూర్పిడి చేస్తున్న రైతులు (ఫైల్‌ఫోటో)

ఎకరాకు రూ.45 వేలు పెట్టుబడి ఖర్చు

కొంత మంది రైతులు అధిక మొత్తంలో 20 నుంచి 100 ఎకరాల వరకు సాగు చేసిన సందర్భాలు ఉన్నాయి. ట్రాక్టర్లతో వ్యవసాయం చేయటం విత్తనాలు ఎదబెట్టటం మిషన్లతో నూజివీడు చేయటం తదితర అంశాలు కలిసి వచ్చాయి. దుక్కి, విత్తనాలు యధ కలిపి వ్యవసాయానికి ఎకరాకు రూ.10వేల విత్తనాలు ఎకరాకు రూ.3 వేల నుంచి రూ.4 వేలు ఖర్చు అవుతుంది. ఎరువులు ఎకరాకు రెండు బస్తాలు చొప్పున రూ.2600, కలుపు, పురుగు మందులు తదితరాలు కలిపి రూ.3వేలు, కోత నూర్పిడి బస్తాల ఖర్చు కలిపి రూ.4వేలు నుంచి రూ.5వేలు పెట్టుబడి అవుతుంది. హార్వేస్టర్ ద్వారా కోస్తే ఎకరాకు రూ.2500 కోతకూలి అవుతుంది. అయితే దానికి అదనంగా బస్తాల బాడుగ, గింజలు తోలకం ఫ్లష్ రీస్టోన్ వేయటం కలిపి రూ.2వేలు అవుతుంది. దీనికి తోడు బస్తాలకు కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసినందుకు అదనంగా క్వింటాకు రూ.120 చొప్పున పంట దిగుబడి బట్టి రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఏడాదికి అవుతుంది. కౌలు కాకుండా సొంత పొలం ఉన్న రైతుకు ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.27వేలు ఖర్చు అవుతుంది.

కోల్డ్ స్టోరేజీల బాడుగ అదనం

కోల్డు స్టోరేజీల్లో ఏడాదికి దిగుబడిని బట్టి రూ.వెయ్యి నుంచి రూ.1500 ఖర్చు అవుతుండగా మూడేళ్ళ నిలువ చేసిన రైతులకు రూ.4500 ఖర్చు అవుతుంది. ఇది సరుకు నిల్వ చేసినందుకు అదనంగా భారం. దీనికి తోడు గిట్టుబాటు ధర లేక సకాలంలో అమ్ముకోకపోవటంతో తెచ్చిన పెట్టుబడులకు పెట్టిన కవులుకు వడ్డీ అదనంగా అవుతుంది. కౌలు రైతు విషయానికొస్తే ఎకరాకు కౌలు కలుపుకొని మూడేళ్ల శీతల గిడ్డంగుల బాడుగ, పైన పెట్టుబడి ఖర్చు కలుపుకొని రూ.50 వేలకు తగ్గకుండా ఎకరాకు ఖర్చు అవుతుంది. ఎక్కువ మంది కౌలు రైతులు శనగ సాగుకు మొగ్గుచూపారు. తక్కువ మంది మాత్రమే కౌలుకు శనగ సాగు చేస్తారు.

తెగుళ్ళతో తగిన దిగుబడులు

ఇది ఇలా ఉంటే గత నాలుగేళ్లుగా శనగ సాగు వరసగా చేయటంతో పంట మార్పిడి చేయక కొంత మంది రైతులు శనగ పంటకు ఎండు తెగులు సోకింది. దీంతో ఎకరాకు రెండు నుంచి మూడు బస్తాల దిగుబడిలోపే ఉన్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించక వర్షానికి పంట తడిసి నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. బెట్ట స్థితుల్లో శనగ పంట దిగుబడి రాక ఎకరాకు మూడు క్వింటాల దిగుబడి వచ్చిన సందర్భాలు ఉన్నాయి.

అప్పుల ఊబిలో శనగ రైతులు

గత మూడేళ్లుగా శనగ పంట గిట్టుబాటు ధర లేక, ప్రకృతి వైపరీత్యం, తెగుళ్లతో రైతులు నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారు. మిరప, పొగాకు పెరిగిన పెట్టుబడులతో గిట్టుబాటు కాని ధరలతో రైతులు ఆ పంట వైపు మొగ్గు చూపటం లేదు. సెనగ ధరలతో ఊగిసలాడే ధోరణిలో ఉన్నారు. ఏదేమైనా శనగ రైతులు నష్టాల నుంచి బయట పడాలంటే క్వింటాలు రూ.9వేల లెక్కన తెల్ల, ఎర్ర శనగలు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని వైసిపి ఇన్‌ఛార్జి చింతలపూడి అశోక్ కుమార్ ఆరోపించారు. మండలంలోని పుట్టావారిపాలెం అడ్డరోడ్డు నందు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. వైసీపీ అధ్యక్షులు ఊట్ల నాగేశ్వరావు, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఇల్లూరి లక్ష్మీ శేషు, నాలిరామారావు, ఒగిపోయిన వీరయ్య, చెన్నారెడ్డి, భాష, బండి కోటిరెడ్డి, అద్దంకి ఆంజనేయులు, గడ్డం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : వైద్య కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 28న ధర్నాలు చేపట్టాలని వైసిపి అధినేత వైఎస్ జగన్ మోహనరెడ్డి ఆదేశించినట్లు వైసిపి ఇన్‌ఛార్జి అశోక్ బాబు అన్నారు. 'ప్రజా ఉద్యమం పోస్టర్' శనివారం ఆవిష్కరించారు. వైసిపి పరిశీలకులు నారాయణరెడ్డి, అన్నపురెడ్డి రఘురామరెడ్డి, గడిపాటి హేమచంద్ర శ్రీనివాస్, పడమటి శ్రీనివాసరావు, దాది సుబ్బారావు, మల్లేశ్వరరావు, గాదె శివరామకృష్ణరెడ్డి, పెరికల పద్మారావు, సీతా మల్లేశ్వర వరప్రసాద్, రాంమోహనరావు, జల్లి జోషీకాంత్, గోపాలం రాము పాల్గొన్నారు.



భట్టిప్రోలులో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వి అశోక్ బాబు

చీరాల : మండలంలోని సాల్మన్ సెంటర్ పంచాయతీలో కూటమి ప్రభుత్వం తీసుకున్న వైద్య కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమం గుంటూరు వెంకట సుబ్బారావు నివాసం వద్ద నిర్వహించారు. వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక వైసిపి కార్యాలయంలో వైసిపి ఇంచార్జ్ గాదె మధుసూదనరెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని సమస్యలు, వివిధ అంశాలపై చర్చించారు. అద్దంకి నాంచారమ్మ దేవస్థానంను దర్శించుకున్నారు. ప్రకాశం జిల్లా వైసిపి పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.



పొగాకు మండెలు పరిశీలిస్తున్న ఏలూరి, కలెక్టర్

పొగాకు మండెల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని ఉప్పుటూరులో నల్ల బర్లీ పొగాకు మండెల్లో ఉండటాన్ని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శనివారం పరిశీలించారు. రైతుల నుంచి బర్లీ కొనుగోలు చారిత్రాత్మక నిర్ణయమని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బర్లీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నేరుగా కొనుగోలు ప్రక్రియ ప్రారంభించిందన్నారు. పొగాకు రైతులు కష్టపడి పండించిన బర్లీకి సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతాంగ ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ఎంఆర్‌సి కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓలు శివ కోటేశ్వరరావు, వెంకట్రామయ్య శనివారం తెలిపారు. హైస్కూలు విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం, వ్యాస రచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈనెల 29, 30 తేదీల్లో నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు పంపనున్నట్లు చెప్పారు.

భట్టిప్రోలు : స్థానిక ఎంఆర్‌సి భవనంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు గణేష్, మహీధర్, సురేంద్ర బాబు ప్రథమ స్థానం సాధించారు. ఎంఇఒ నీలం దేవరాజు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్‌ను అభినందించారు. నియోజక వర్గ స్థాయిలో ఈనెల 29, 30తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.



సమావేశంలో చైర్మన్ చుండూరి మురళి సుధాకరరావు

దేవస్థానం అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధిలో పాలకవర్గం, అధికార యంత్రాంగం అవసరం ఉందని పాలక మండలి చైర్మన్ చుండూరి మురళి సుధాకరరావు అన్నారు. ఏఐ మదమంచి తిమ్మనాయుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి పనుల గురించి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. దేవస్థానం నాలుగు రాజగోపురాలు, ప్రాకార మండపం పాడైనందున దాతల సహకారంతో పునర్నిర్మాణం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. సేవా టికెట్లపై చర్చించారు. భక్తులు సౌకర్యార్థం టాయిలెట్స్, గోశాల వంటి పనులపై చర్చించినట్లు తెలిపారు.

డ్వాక్రా మహిళలకు తెలియకుండానే

నగదు ఉపసంహరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజరు పొదుపు గ్రూపు సభ్యులకు తెలియకుండానే వివిధ రూపాల్లో పొదుపులోని నగదు బ్యాంకుకు డ్రా చేసి జమ చేస్తున్నారని, అదేమని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పలువురు డ్వాక్రా సభ్యులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రం భట్టిపురంలోని అద్దేపల్లిలో గల మహమ్మద్ మహిళా పొదుపు గ్రూపు నుండి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఇటీవల రూ.10వేల నగదు ఉపసంహరణ చేశారని, అదేమని అడిగితే ఎందుకు ఉపసంహరణ జరిగిందో తనకు తెలియదని నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని ఆ గ్రూపు ఆర్గనైజర్ కార్యదర్శులు మటన్ వాహ దున్నిసా, షేక్ ఫర్వీనా ఆరోపించారు. నాలుగేళ్ల క్రితం తమ గ్రూపు తరపున రూ.20 లక్షల రుణం పొందామని, ఆ రుణం ఇప్పటివరకు సకాలంలో చెల్లిస్తూ మరో ఐదు నెలలలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి సమయంలో గత ఆగస్టు నెలలో తమ గ్రూపు నుండి రు.9,484 ఉపసంహరణ జరిగిందన్నారు. ఈ ఉపసంహరణ ఎందుకు జరిగిందని మేనేజరును అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాక తనకు తెలియదని, గతంలో మీరు రుణం తీసుకునే సమయంలో భీమా చేసి ఉంటారని, దాని కొరకు జరిగి ఉండొచ్చునని సమాధానం చెప్పినట్లు అగ్రహ వ్యక్తం చేశారు. రుణం మంజూరు సమయంలోనే భీమాకు నగదు ఉపసంహరణ జరుగుతుందని, తీసుకున్న రుణం మరికొన్ని నెలల్లో పూర్తి చేసే సమయంలో ఇలా ఎందుకు సంహరణ చేశారని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా స్థానిక యూనియన్ బ్యాంక్ మేనేజరు మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడం, నిర్లక్ష్యపు సమాధానం చెప్పటం, డిఫాల్ట్‌గా ఉన్న గ్రూపుల్లో కొందరు సకాలంలో తీసుకున్న రుణాన్ని చెల్లిస్తున్నప్పటికీ గ్రూప్ మొత్తానికి సభ్యుల ఎకౌంట్లు బ్లాక్ చేసి అసౌకర్యాన్ని కలిగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడిగితే గ్రూపు లీడర్లే సభ్యుల నుండి తీసుకున్న రుణాన్ని రికవరీ చేయించాలని చెప్పటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివలన సకాలంలో చెల్లించే సభ్యులు లావాదేవీలు జరుపుకొనుటకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. ఈ విధానాన్ని సరిచేయాలని మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోవటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ వ్యవహార శైలి పట్ల ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై మండల సమైక్య ఎపిఒ శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గ్రూపులకు భీమా పేరుతో నగదు జమ చేసిన విషయాన్ని పరిశీలిస్తామని అన్నారు. అలాగే మేనేజర్‌పై వస్తున్న ఆరోపణలు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.



భీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

కార్మికుని కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి - వేమూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయటం అభినందనీయమని శాసన సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు దొరెడ్ల శివ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కార్యకర్తల ప్రమాద భీమా ప్రయోజనాలకు అవసరమైన పత్రాలు సేకరించి టిడిపి రాష్ట్ర కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. కుటుంబానికి మంజూరైన రూ.5లక్షల చెక్కును అందజేశారు.




అద్దంకిలో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - అద్దంకి

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల స్థాయి పోటీలు ఎంఇఒ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఆరు పాఠశాలల నుండి ఎంపిక చేయబడిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. వ్యాసరచనలో డి రోజాశ్రీ, లక్ష్మీ ప్రణతి, పి ప్రవల్లిక, వకృత్వంలో ఎం సుభాష్, వి రామ్ చరణ్, ఎం సాయి సమీరా ఎంపికయ్యారు. ఈ ఆరుగురికి క్విజ్ పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, వకృత్వ పోటీలకు బుచ్చిబాబు, వరలక్ష్మి న్యాయ నిర్ణేతలగా వ్యవహరించారు. మండల స్థాయి పోటీల్లో ఎం సాయి సమీరా, డి రోజాశ్రీ, పి ప్రవల్లిక విజేతగా నిలిచారు. కార్యక్రమాల్లో బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసమూర్తి, ఎస్ నాగేశ్వరరావు, ఎన్‌సిహెచ్ గురవయ్య పాల్గొన్నారు.



పంగులూరులో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

పంగులూరు : స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో మండల స్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఎంఇఒ కె నాగభూషణం, జి వీరాంజనేయులు పోటీలనున పర్యవేక్షించారు. పోటీల్లో కొండ మంజులూరు హైస్కూలులో 9వ తరగతి చదువుతున్న కె జఫన్యా, సిహెచ్ పవన్ గోపికృష్ణ, బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎన్ జాస్మిన్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెలుచుకున్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. పోటీలకు స్థానిక ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించగా పంగులూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సోమేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

ప్రజాశక్తి - అద్దంకి

మద్యం తాగి వాహనాల నడుపుతున్న 10మందిని సీఐ ఆరాధ్యుల సుబ్బరాజు శనివారం కోర్టులో హాజరు పర్చారు. న్యాయమూర్తి బి అఖిల ఒకరికి రూ.6వేలు, మరొకరికి రూ.5వేలు, మిగిలిన 8మందికి ఒక్కొక్కరికి రూ.4వేల చొప్పున జరిమాన విధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు.

ఎక్సైజ్ 'సురక్ష' యాప్ ఆవిష్కరణ



ఎక్సైజ్ సురక్ష యాప్ పరిశీలిస్తున్న నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల

నకిలీ మద్యం సమూలంగా నిర్మూలించేందుకు సాంకేతికత వినియోగించుకోవాలని శాసన సభ్యులు నరేంద్రవర్మ అన్నారు. నకిలీ మద్యం విక్రయాలు అరికట్టేందుకు ప్రభుత్వం 'సురక్షా యాప్' అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఎక్సైజ్ అధికారులతో కలిసి పట్టణంలో మిత్ర వైన్స్ వద్ద యాప్‌పై అవగాహన కల్పించారు. రిటైల్ షాపుల్లో స్కాన్ చేసిన తర్వాతే అమ్మకాలు జరగాలనే విధానం ప్రారంభం అవుతోందని అన్నారు. ఒక షాపుకు సరఫరా చేసిన మద్యం ఇతర షాపుల్లో అమ్మడం సాధ్యం కాదన్నారు. టెక్నాలజీతో నకిలీ మద్యం నియంత్రణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఎక్సైజ్ ప్రొహిబిషన్ జిల్లా అధికారి బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 140 మద్యం షాపులు, బార్లలో 'ఎక్సైజ్ సురక్ష' యాప్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. యాప్ పనితీరును ఎక్సైజ్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా గోడ ప్రతులను ఆవిష్కరించారు. మరిన్ని వివరాలకు ఎక్సైజ్ టోల్ ఫ్రీ నంబరు 14405లో సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె విజయ, ఎక్సైజ్ సిఐ పి గీతిక పాల్గొన్నారు.

రేపల్లె : రాష్ట్రంలో నకిలీ, కల్తీ మద్యానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఇసుకపల్లి, సాయి బాలాజి వైన్స్ మద్యం దుకాణం వద్ద 'మీ భద్రత మా బాధ్యత' అనే శీర్షికన మద్యం నాణ్యత తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎపి ఎక్సైజ్ 'సురక్ష' యాప్ పోస్టర్లు, కార్డుబోర్డ్, కరపత్రాలు శనివారం విడుదల చేసారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దివాకర్, ఎస్ఐ టి రాజశ్రీ, తాత ఏడుకొండలు, కాగితాల హనుమ ప్రసాద్ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని సజ్జవారిపాలెంలోని ఎమ్మెస్ సత్య వైన్స్ మద్యం దుకాణం వద్దకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ వచ్చి 'ఎక్సైజ్ సురక్ష యాప్' పోస్టర్లు, కార్డుబోర్డ్, కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ ఎం శ్రీరామ్ ప్రసాద్, ఎస్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శివప్రసాద్

మినుము రైతులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి - పంగులూరు

గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మినుము బాగా దెబ్బతిందని, ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని, మినుము రైతులకు నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని అద్దంకి నియోజకవర్గ ప్రత్యేక అధికారి బాలమ్మ హామీ ఇచ్చారు. మండలంలోని రేణింగవరం, కొండమూరు గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మినుము పంటను ఆమె శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాలకు మినుము దెబ్బతిందని, మినుము రైతులకు ఇది కోలుకోని దెబ్బని అన్నారు. మినుము కోత దశలో అక్టోబర్ నెలలో అధిక వర్షాలు కురిశాయని అన్నారు. పంట దెబ్బతిన్నందుకు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టపోయిన ప్రతి రైతుకి న్యాయం జరిగే విధంగా ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు. ఎఒ డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ పొలాల్లో నీరు ఉన్నట్లయితే బయటకు పోయే విధంగా రైతులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తడిసిన పంటపై రెండు శాతం యూరియా ద్రావణం పిచికారి చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె స్వరూప రాణి, కొండమూరు పంచాయతీ సెక్రటరీ అనిల్, రేణింగవరం సెక్రటరీ లామ్ సునీత, విఎఎలు పాల్గొన్నారు.



మినుము పంట పరిశీలిస్తున్న ఎస్ఒ బాలమ్మ

గొర్రెల మేతకు మినుము

అధిక వర్షాల వల్ల మినుము పంట పూర్తిగా నష్టపోవడంతో కొండమూరులో కొంతమంది రైతులు మినుము పంటను గొర్రెల మేతగా ఇస్తున్నారు. గ్రామానికి చెందిన చెరుకూరి వెంకటేశ్వర్లు తమ మినుము పొలంను గొర్రెల మేతకు ఇచ్చాడు. గత 15 రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఒక రైతు 13 ఎకరాల మినుము గొర్రెల మేతగా ఇచ్చాడు. అధిక వర్షాల వల్ల నష్టపోయిన మినుము రైతులు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు.



రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా ఉన్న గొయ్యి

ఆదమరిస్తే అంతే సంగతులు

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని దగ్గుబాడు నుంచి పోతినివారిపాలెంకు వెళ్లే ప్రధాన రోడ్డు మధ్యలో గొయ్యి పడింది. పాత కల్వర్టుపై పడిన ఈ గొయ్యి పాదచారులు, వాహన దారులకు ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఈ కల్వర్టు దెబ్బతిని మధ్యలో గొయ్యి పడటంతో స్థానికులు చెట్లకొమ్మలతో ఆ గొయ్యిపై ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. రాత్రిపూట ఈ మార్గంలో వాహన దారులు ప్రయాణిస్తే దగ్గరకు వచ్చేవరకు ఇది కనిపించదు. పొరపాటున ఏదైనా వాహనం ఈ గొయ్యిలో పడితే ప్రమాదం జరుగుతుంది. అధికారులు వెంటనే స్పందించి గొయ్యి పూడ్చాలని పోతినివారిపాలెం సర్పంచి పోతిని శ్రీనివాసరావు కోరారు.

కార్తీక మాస స్నానాలు నిషేధం

ప్రజాశక్తి - చీరాల

మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో ఆర్‌డిఒ సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. మంతా తుఫాన్ ప్రభావంతో రాబోయే రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున కార్తీక మాస సముద్ర స్నానాలు నిషేధించినట్లు తెలిపారు. ప్రజలు, పర్యాటకులు కార్తీక మాస స్నానాలకు సముద్రతీర ప్రాంతాలకు వెళ్లరాదని హెచ్చరించారు. మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లరాదని, వృద్ధులు అవసరమైన మందులు, నిత్యావసర వస్తువులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నుండి మూడు రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆర్‌డిఒ కంట్రోల్ రూంకు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 87126 55910 నంబర్‌కు సంప్రదించవచ్చని తెలిపారు.

కారంచేడు : మొంథా తుపాన్ నేపథ్యంలో ప్రజలు కార్తీక పౌర్ణమి స్నానాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ ఖాదర్ భాష శనివారం సూచించారు. కొమ్మమూరు కృష్ణ కాలువ, చెరువులకు ఎవరు కార్తీక స్నానానికి వెళ్లరాదని చెప్పారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో నూతనగా నిర్మిస్తున్న విద్యుత్ ఉపకేంద్రంలో పనులు కారణంగా ద్వారక నగర్, ఆటోనగర్ ప్రాంతాలు, చక్రాయపాలెం, గోపాలపురం, సింగరకొండపాలెంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని డిఇ ఎం దామోదరం తెలిపారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్లకు సిఎస్ విజయానంద్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పారిశుధ్య పనుల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. ప్రస్తుత వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరింత దష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం జిల్లా నుంచి కలెక్టర్ పి.రాజాబాబు క్యాంప్ కార్యాలయం నుంచి ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, అతిసార వంటి వ్యాధులు వ్యాపించకుండా చేయడానికి పారిశుధ్య నిర్వహణ అత్యంత కీలకమన్నారు. దీంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసే ఆశాలు, ఏఎన్ఎంలు ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం గమనిస్తూ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామాలలో మురుగును ఎప్పటికప్పుడు తొలగించేలా చూడాలని చెప్పారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలని, పూర్తిస్థాయిలో నాణ్యత పరీక్షలు, క్లోరినేషన్ చేశాకే తాగునీరు విడుదల చేయాలని స్పష్టం చేశారు.

ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఏ విధమైన ప్రాణనష్టం చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఆయన జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో నెలకొన్న పరిస్థితిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కలెక్టర్ పి.రాజాబాబు వివరించారు. జిల్లాస్థాయి అధికారులను వర్ష ప్రభావిత మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ వచ్చేవారం కూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న దష్ట్యా అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సహాయక చర్యలకు అవసరమైన సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సహాయక చర్యలలో సమన్వయ లోపం ఉండరాదని సిఎం జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేశారు.

ఘనంగా ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ శాంతి, సౌభ్రాతత్వాలే ధ్యేయంగా 80 సంవత్సరాల క్రితం అక్టోబర్ 24 వ తేదీన ఏర్పడిన ఐక్య రాజ్య సమితి ఆవిర్భావ వేడుకలు స్థానిక కొప్పోలు రోడ్డులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలు లో శుక్రవారం ఘనంగా జరిగాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్రపంచంలో వివిధ దేశాలు సాధించిన ప్రగతిని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా జరిగిన సాధారణ సభ్యదేశ సదస్సులో ప్రపంచ శాంతి కోరుతూ తీర్మానం చేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కె. మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తాయన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్‌పై ప్రత్యేక డ్రైవ్

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు: ఎస్పీ

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్, టంగుటూరు



ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేస్తున్న పోలీసులు

ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, రవాణా శాఖ సంయుక్తంగా ప్రైవేట్ ట్రావెల్స్‌పై శుక్రవారం రాత్రి నుంచి స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. ప్రజల భద్రత, ప్రయాణీకుల క్షేమం లక్ష్యంగా ఒంగోలులోని ముంగమూరు రోడ్డు, అద్దంకి బస్టాండ్ మరియు టంగుటూరు టోల్ గేట్ వద్ద సుమారు 65 ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. ప్రమాద సమయాల్లో ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు బస్సులలో ఉన్నాయా.? లేదా.? అనే అంశంపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. బస్సు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ లైసెన్స్ మరియు ఇతర అనుమతులను కూడా పరిశీలించారు. స్కూల్ బస్సులను కూడా పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు టుటౌన్ యం.శ్రీని వాసరావు, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తి

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా



మారథాన్ రన్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

పోలీస్ అమరవీరుల త్యాగాలే స్ఫూర్తిగా ప్రజల సేవలో ప్రతి అడుగు అంకితం చేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ జిల్లా పోలీసులకు, యువతకు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం 5 కి.మీ.లు మారథాన్ రన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించి, పాల్గొన్నారు. ఈ మారథాన్ రన్‌లో సుమారు 200 మంది విద్యార్థినులు, విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమైన మారథాన్ రన్ చీలిరోడ్డు, పాత బస్టాండ్ మీదుగా గడియార స్థంభం సెంటర్ వరకు వెళ్లి తిరిగి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి 31 వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం, వారి స్ఫూర్తిని యువతలో నింపడం ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు కిలోమీటర్ల మారథాన్ పరుగులో ఓవరాల్ విజేతలుగా బాపట్ల అగ్రికల్చర్ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న డి. మనోహర్, పిజిఆర్ఎస్ సెల్‌లో విధులు నిర్వహించే సివిల్ కానిస్టేబుల్ పి. నాగ బ్రహ్మారెడ్డి, అగ్రికల్చర్ కళాశాలలో మూడవ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న బసల్ బోబాన్ లు వరుస మూడుస్థానాల్లో నిలిచారు. పోలీసుల కేటగిరీలో జి. పి. నాగ బ్రహ్మారెడ్డి, ఏఆర్ విభాగంలో విధులు నిర్వహించే జి. కృష్ణ, చిన్నగంజాం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సిహెచ్. దుర్గాప్రసాద్, విద్యార్థుల కేటగిరీలో అగ్రికల్చర్ కళాశాలకు చెందిన డి. మహేంద్ర, బసల్ బోబాన్, పి. వినయ్ కుమార్ లు, మహిళా విద్యార్థినులలో బాపట్ల అగ్రికల్చర్ కళాశాలకు చెందిన డి. దీపిక, జి. భార్గవి, షేక్. ఫిరోజా కౌశర్బీలు వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్బీ ఇన్స్పెక్టర్ జి. నారాయణ, బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆర్. రాంబాబు, ఆర్ఐలు షేక్. మౌలుద్దీన్, టి. శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

బీచ్‌లు తాత్కాలికంగా మూసివేత

- యాత్రికులు సముద్ర తీరాలకు రావొద్దు
- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు..
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పరిధిలోని బీచ్‌లను తాత్కాలికంగా మూసివేస్తున్నామని, యాత్రికులకు, భక్తులకు ప్రవేశం లేదని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడి మొంథా తుపానుగా మార్పు చెందే అవకాశం ఉందని, వాతావరణ శాఖ నుండి అందిన సమాచారం మేరకు ఈ నెల 27, 28, 29 తేదీలలో బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వుల మేరకు జిల్లా పరిధిలోని సూర్యలంక, పాండురంగాపురం, వాడరేవు, రామాపురం, కటారి వారి పాలెం, పొట్టి సుబ్బయ్య పాలెం, మోటుపల్లి, పల్లెపాలెం, చిన్నగంజాం, పరిసవారిపాలెం, నక్షత్రానగర్ తదితర బీచ్‌లను 26వ తేదీ నుండి మూసివేయడం జరుగుతుందని తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు ఎవరూ కూడా బాపట్ల జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలలోకి రావద్దని జిల్లా ఎస్పీ యాత్రికులు,భక్తులకు సూచించారు. కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక సోమవారాలు పుణ్య స్నానాలు ఆచరించాలని ఉద్దేశంతో సముద్ర తీరాలకు రాదలిచిన భక్తులు ఈ విషయాన్ని గమనించి రావద్దని తెలిపారు. ఎవరైనా పోలీస్ శాఖ హెచ్చరికలను మీరి జిల్లాలోని సముద్ర తీర ప్రాంతాలలోకి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మత్స్యకారులు వేటకు వెళ్లడం తాత్కాలికంగా నిషేధించడం జరిగిందన్నారు. ఎవరూ కూడా వేటకు వెళ్ళవద్దని, ఎవరైనా వెళ్ళి ఉంటే వారు కూడా వెంటనే తీరానికి తిరిగి వచ్చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

అన్నదాతకు వర్షాల దెబ్బ



బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాల ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు చేతికందే దశలో కురుస్తున్న ఈ వర్షాల కారణంగా వరి పండించిన మాగాణి రైతులు, పత్తి, మిరప, శనగ, మినుము పంటలు సాగు చేసిన మెట్ట రైతులు నష్టపోతున్నారు. వరుసగా రోజుల తరబడి కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్యుల జీవనం కష్టంగా మారుతోంది. రోజువారీ కూలీ పనుల ఉండటం లేదు. రానున్న వారం రోజుల్లో మొంతా తుపాను ప్రభావం ప్రకాశం, బాపట్ల జిల్లాల అంతటా విస్తృతమైన ప్రభావం చూపనున్న నేపథ్యంలో దాన్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు రెండు జిల్లాల యంత్రాంగాలు సర్వసన్నద్ధమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టారు. మంతా తుఫాను ప్రభావం ఈనెల 27, 28, 29 తేదీలల్లో ఉంటుందనే హెచ్చరికల దష్ట్యా సమగ్ర ప్రణాళికతో తుపానుకు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం దష్టికి తీసుకువచ్చేలా జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్ కేంద్రాలలోనూ, మండల స్థాయిలోనూ ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు.

హైదరాబాదు నుంచి బెంగళూరు ప్రైవేట్ బస్సులో ప్రయాణిస్తూ కర్నూలు వద్ద జరిగిన బస్సు అగ్ని ప్రమాదంలో ఇంకొల్లు మండలం, పూసపాడు గ్రామానికి చెందిన గన్నమనేని ధాత్రి మృతిచెందారు. ధాత్రి హైదరాబాదులో నివాసం ఉంటున్న ఆమె మేనమామ ఇంటి నుంచి బెంగళూరు వెళ్తుండగా ఈ అగ్ని ప్రమాదంలో చనిపోయింది. ఇదే బస్సులో జిల్లాకు చెందిన ఇద్దరు ప్రయాణిస్తూ బస్సు అద్దాలు పగలగొట్టుకుని సురక్షితంగా బయటపడ్డారు. ఒంగోలు వాసి వేమూరి శేషగిరిరావు కూడా ఈ బస్సు ప్రమాదంలో మరణించారు. ఈ నేపథ్యంలో ప్రయాణికుల భద్రత దష్ట్యా ప్రైవేట్ ట్రావెల్ పై పోలీసు యంత్రాగం, రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్స్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాద సమయాల్లో ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు బస్సులలో ఉన్నాయా.? లేదా.? అనే అంశంపై పోలీసులు ప్రధానంగా దష్టి సారించారు. అత్యవసర సమయాల్లో సులభంగా తెరవడానికి వీలుండే అత్యవసర తలుపుల పనితీరును, అలాగే కిటికీల అద్దాలను బద్దలు కొట్టడానికి ఉపయోగించే గాజు బ్రేకర్లు ప్రతి బస్సులో అందుబాటులో ఉన్నాయా.? లేదా.? అనే విషయమై తనిఖీలు చేశారు. లగేజ్ కంపార్ట్‌మెంట్లలో మండే పదార్థాలు లేదా చట్టవిరుద్ధ వస్తువులు ఏవైనా రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, గడువు ముగిసిన అగ్నిమాపక పరికరాలను వినియోగించవద్దని వాటిని ఉపయోగించే విధానంపై పూర్తి అవగాహనతో డ్రైవర్లకు సూచించారు.

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకిని, నెల్లూరు జిల్లాలో ఉన్న కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిసిఎల్ఎ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి ఇటీవల జిల్లాల కలెక్టర్లతో జరిగిన వీక్షణ సమావేశంలో చెప్పారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయమై కసరత్తు చేపట్టారు. అద్దంకి, కందుకూరు, మార్కాపురం సరిహద్దులు నిర్ణయిస్తూ సమగ్ర నివేదికలు పంపాలని సూచించారు. జిల్లాల సరిహద్దులు విడదీసే అంశంపై సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదిక ఇవ్వాలన్నారు. దీంతో మార్పులు, చేర్పులు త్వరలో ఉంటాయని భావిస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్‌ను ఆవిష్కరించడం, యాప్ విస్తృత ప్రచారం కోసం గతంలో ఎన్నడూ లేని రీతిలో నియోజవర్గాల శాసనసభ్యులు వరుసగా బ్రాందిషాపులు, బార్లలను సందర్శిస్తున్నారు. సదరు యాప్ ను వినియోగించే పద్ధతి గురించి ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి వినియోగదారులకు వివరిస్తున్నారు. మద్యం దుకాణాల నుండే మద్యం విక్రయాలు జరిగించాలని, బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ మద్యం గురించిన వివరాల కోసం ఎక్సైజ్ శాఖ టోల్ ఫ్రీ నం.14405కు తెలపాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెబుతున్నారు. ఇందులో వింత ఏమిటంటే ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ నేతలు, ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుందన్న ఆరోపణలున్నాయి. రాష్ట ప్రభుత్వం తెచ్చిన నూతన మద్యం పాలసీ ప్రకారం మద్యం దుకాణాలు ఏర్పాటయ్యాయి. పర్మినెంట్ లైసెన్స్‌లు ఇచ్చారు. దాదాపు అన్ని ప్రాంతాల్లో అధికారం అండగా సిండికేట్‌లు ఏర్పడ్డాయి. అన్ని గ్రామాల్లో మద్యం దుకాణాలను అనుబంధంగా బెల్ట్ షాపులు పెట్టారు. ఇవన్నీ అధికార పార్టీ నేతల అండదండలతోనే సాగుతున్నాయి. కొన్ని చోట్ల నేరుగా పర్సంటేజ్‌ల పద్ధతి అమలులో ఉండగా కొన్ని చోట్ల షాపుల్లో భాగాలు తీసుకున్నారు. అధికార పార్టీ అండ లేకుండా మద్యం షాపులు నడపడం దుర్లభం కనుక ఎక్కడ అయినా వ్యక్తిగతంగా షాపులు వచ్చినా వారు కూడా మద్యం సిండికేట్‌లో భాగస్వాములయ్యారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా